శ్రీరస్తు    అవిఘ్నమస్తు    శుభమస్తు

# కృష్ణం వందే జగద్గురుమ్

శ్లో॥ నిగమ కల్పతరోర్గళితంఫలం శుకముఖాదమృతద్రవసంయుతమ్ ।
పిబత భాగవతం రసమాలయం ముహురహోరసికా భువి భావుకాః ॥

**శ్రీ మద్భాగవత దశమ స్కంధ సప్తాహ జ్ఞానయజ్ఞ మహోత్సవ ఆహ్వానము**

వేదిక: శ్రీ సాయి క్రిష్ణా హాల్, 7వ లైను, చంద్రమౌళి నగర్,
మెయిన్ రోడ్, గుంటూరు.

తేది: 27.11.2018 నుండి 03.12.2018
(మంగళవారం నుండి సోమవారం వరకు)

సమయం: ప్రతిరోజు ఉ॥ 10.30 నుండి 12.30 గం॥
సా॥ 6.30 నుండి 8.30 గం॥ వరకు

శ్లో॥ అజ్ఞానాం జాహ్నవీ తీర్థం విద్యా తీర్థం వివేకినాం
సర్వేషాం సుఖదం తీర్థం భారతీతీర్థ మాశ్రయేత్ ॥

**"దక్షిణామ్నాయ శృంగేరి శ్రీ శారదా పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాస్వామి, విధుశేఖర భారతీ మహాస్వామి వార్ల దివ్య అనుగ్రహ ఆశీస్సులతో"**

పద్మ పురాణాదులలో శ్రీమద్భాగవత మహత్త్యము అద్భుతముగా వర్ణితమైయున్నది. సప్తాహ దీక్షతో పరీక్షిన్మహారాజు శ్రవణము చేసిన శ్రీమద్భాగవతము భక్తి, జ్ఞాన, వైరాగ్య, తత్త్వ ముక్తి ప్రదాయకం. దుర్లభమైన మానవజన్మము నందు, మాధవ దివ్యానుగ్రహం సులభంగా పొందేందుకు ఉపయుక్తమైన సుసాధనం శ్రీమద్భాగవతం. అట్టి ఈ పవిత్ర భాగవత దశమ స్కంధ సప్తాహ జ్ఞానయజ్ఞం స్వస్తిశ్రీ చాంద్రమాన హేవళంబి నామ సంవత్సర కార్తీక బహుళ పంచమి నుండి ఏకాదశి (27.11.2018 నుండి 03.12.2018) వరకు శ్రీ సాయిక్రిష్ణా హాల్, 7వ లైను, చంద్రమౌళి నగర్, మెయిన్ రోడ్, గుంటూరులో **"సమన్వయ సరస్వతి", "వాచస్పతి", "బ్రహ్మశ్రీ" సామవేదం షణ్ముఖ శర్మ** గారిచే జరుపబడుచున్న సందర్భముగా భాగవత ప్రియులందరూ విచ్చేసి, భాగవత కథా శ్రవణము చేసి, శ్రీమద్భాగవత కథా పురుషుడగు శ్రీకృష్ణ పరమాత్మను సేవించుకొని, ఐహిక-ఆముష్మిక ఫలములను పొందవలసినదిగా కోరుచున్నాను.

Murali Karthik Xerox, 9885257212

# కార్యక్రమ వివరములు

దీ. 27.11.2018 ఉదయం (మంగళవారం) విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, అఖండ జ్యోతి ప్రజ్వలనము, మంటపారాధన.

**పుణ్య శ్రవణ కాలము:** దీ. **27.11.2018** తేది నుండి **03.12.2018** వరకు ప్రతిరోజు ఉదయం 10.30 గం॥ల నుండి మధ్యాహ్నము 12.30 గం॥ ల వరకు మరియు సాయంత్రము 6.30 గం॥ల నుండి సాయంత్రం 8.30 గం॥ల వరకు.

**సప్తాహ ప్రారంభం వ॥ వ॥ శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి - తపోవనం**

## సప్తాహ ప్రవక్తల వైశిష్ట్యము

భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సనాతన భాగవత ధర్మాన్ని ప్రచారం చేస్తున్న భాగవత ఉపాసకులు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారు. శాస్త్ర బద్ధమైన సమన్వయంతో, చక్కని భక్తి చైతన్య స్ఫూర్తిదాయకమైన వాక్కుతో, ఆస్తిక జనుల మనస్సుకు ఆహ్లాద సంభరితమైన భగవద్విషయ సుగంధమును అందించటంలో వారికి వారే సాటి. వారు ఏ చరిత్ర ప్రవచనం చేసినా అందులో అద్భుతమైన అద్వైత వేదాంత జ్ఞానంతో పాటు భగవంతుణ్ణి సులభంగా చేరే మార్గాన్ని చక్కగా పొందుపరుస్తారు. వారి అపార కవితాశక్తి, శాస్త్ర విషయముల యందు వారికున్న అద్భుతమైన పాండిత్యము, భాగవత సుధను పంచటంలో సాక్షాత్తూ శ్రీ శుక యోగీంద్రులంతటి వారు. అట్టి మహానుభావులు శ్రీమద్భాగవత "దశమస్కంధ సప్తాహ" ప్రవచనమొనర్చుట కంగీకరించుట మన మహాభాగ్యము.

**ఇట్లు - భవదాగమనాభిలాషి**

**శ్రీమతి & శ్రీ ఆదిపూడి సోమరాజు, లలిత**

శ్రీ సాయిక్రిష్ణ హాల్, 7వ లైను,

మెయిన్ రోడ్, చంద్రమౌళి నగర్, రింగ్ రోడ్, గుంటూరు.

ఫోన్ నెం.9949777198

